సూపరింటెండెంట్‌ను తొలగించడం అన్యాయం : సిఐటియు

ప్రజాశక్తి- కడప అర్బన్ : జమ్మలమడుగు క్యాంబెల్ ఆస్పత్రిలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ అగస్టిన్ రాజును అర్ధాంతరంగా తొలగించడం సరైంది కాదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, మెడికల్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ వెంకట సుబ్బయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జమ్మలమడుగు ప్రాంతంలో పేదలకు తక్కువ ధరలకు వైద్యం అందించడంలో డాక్టర్ అగస్టిన్ రాజు కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. రోజు రోజు హాస్పిటల్ అభివృద్ధి చేస్తూ, ఎక్కువ సంఖ్యలో కార్మికులను తీసుకుంటున్న సూపరింటెండెంట్‌ను తొలగించిడం సరైంది కాదని తెలిపారు. సమస్యల మీద వివరణ తీసుకోవచ్చు, నోటీసు ఇవ్వచ్చు, కాని ఇవి ఏమి చేయకుండా అర్ధాంతరంగా తొలగించడం సరైనది కాదని పేర్కొన్నారు. బిషప్ చెప్పితే చేశామని చెప్పడం లేబర్ చట్టానికి వ్యతిరేకమని తెలిపారు. అకారణంగా తొలగించిన సూపరింటెండెంట్‌ను విధుల్లోకి తీసుకోవాలని పేర్కొన్నారు.

పెద్దముడియంలో 'భూ' మంత్రకాళీ!

జిల్లాలో భూకబ్జాలపర్వం యథేచ్ఛగా సాగిపోతోంది. జిల్లాలోని శివారు మండలాలైన కొండాపురం, పెద్దముడియం మొదలుకుని తూర్పుప్రాంత మండలాలైన బద్వేల్, గోపవరం వరకు కబ్జాలపర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా పెద్దముడియం తహశీల్దార్ కార్యాలయ డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐలు కొంతమంది కబ్జారాయుళ్లతో చేతులు కలిపి 'పి'అనే సబ్ డివిజన్ పేరుతో వందలాది ఎకరాలను అన్యాక్రాంతం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ కొన్నేళ్లుగా పాతుకునిపోవడంతో ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. కొన్ని భూముల అక్రమాలపై ఆర్‌డిఒ వివరణ కోరినప్పటికీ డి.టి, ఆర్ఐ స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

- 'పి' సబ్ డివిజన్ పేరుతో స్వాహారాజ్యం
- భూముల గోల్‌మాల్‌లో వైసిపి మార్క్ రాజకీయం
- వారసత్వ ఆస్తి ఆన్‌లైన్‌కు నిరాకరణ
- ఆర్‌డిఒ ఆదేశాలూ బేఖాతర్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పెద్దముడియం మండలం భూకబ్జాలకు నిలయంగా మారింది. తహశీల్దార్ ఇటీవలే రావడంతో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐలదే ఇష్టారాజ్యం. వీరిద్దరూ కొన్నేళ్లుగా పాతుకు పోవడంతో కొంత మంది కబ్జారాయుళ్ల కనుసన్నల్లో మెదులుతూ 'పి' అనే సబ్‌డివిజన్ పేరుతో భారీగా భూముల అక్రమాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. మండలంలోని కొండపాపయ్యగారిపల్లికి చెందిన పండు గౌరీ అనే మహిళకు దిగువకల్వటాల గ్రామంలో సుమారు రూ.60 లక్షల విలువ కలిగిన

40 ఎకరాల వారసత్వ ఆస్తిని కలిగి ఉన్నారు. వారసత్వ ఆస్తిని ఆన్‌లైన్ చేయడానికి అనుభవం కలిగిన సర్టిఫికెట్ కావాలనే పేరుతో ఏళ్ల తరబడి తిప్పు కోవడం చర్చనీయాంశంగా మారింది. వారసత్వ ఆస్తికి అనుభవం సర్టిఫికెట్ అవసరం ఏమిటో తెలియడం లేదు. దిగువకల్వటాల గ్రామంలోని ఆమె సోదరుడు కైప నాగేశ్వరరెడ్డికి చెందిన 691 సర్వే నెంబర్‌లో 2.90 ఎకరాలు, 691,3లో 3.44 ఎకరాలు, 313లో 2.05 ఎకరాలు,722 సర్వే నెంబర్‌లో 5.78 ఎకరాలు, 692,1లో 10.60 ఎకరాలు, 692,1 పి. 20 ఎకరాలు, 691,5లో 3.84 ఎకరాలు వ్యవసాయ భూమి ఉంది. పట్టాదారు పాసుపుస్తకంలో ధ్రువీకరించారు. సదరు భూములను పి.అనే సబ్‌డివిజన్ చేసిన ఇతరులకు అక్రమంగా రిజిష్టర్ చేసినట్లు సమాచారం. ఆన్‌లైన్‌లో పి.అనే సబ్‌డివిజన్ చేర్చి కబ్జాదారులకు అనుకూలముగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇటువంటి తరహా రెవెన్యూ లీలలు ఇంకెన్ని ఉన్నాయో తెలియడం లేదనే వాదన వినిపిస్తోంది. సదరు భూములను కబ్జా చేసిన వారు సోలార్ కంపెనీకి ఎకరా రూ.25 వేల నుంచి రూ.50 వేల చొప్పున అప్పగించినట్లు తెలుస్తోంది. పెద్దము డియం మండలంలో భూఅక్రమాలపై ఆర్‌డిఒ వివరణ కోరినప్పటికీ స్పందించిన దాఖలాల్లేవనే వాదన వినిపిస్తోంది. ఉన్నతాధికారుల నుంచి ఒత్తిళ్లు ఎదురైతే కబ్జాదారుల రాజకీయ పలుకు బడితో అధిగమిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహ రిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీనిపై ఆర్‌డిఒ, పెద్ద ముడియం తహశీల్దార్లను పలుమార్లు ఫోన్‌లో సంప్రదించగా అందు బాటులోకి రాకపోవడం గమనార్హం.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బాధ్యతగా విధులు నిర్వర్తించకపోతే సెలవుపై వెళ్లండి
- సమీక్ష సమావేశంలో అధికారులకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత హెచ్చరిక
- తాగునీటి సమస్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశం

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, బాధ్యతగా విధులు నిర్వర్తించకపోతే సెలవులపై వెళ్లాలని బిసి సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత హెచ్చరించారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిటెక్‌రవి, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఆధ్వర్యంలో సర్వశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శాఖ అధికారి బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ,లేకపోతే సెలవు మీద వెళ్ళచ్చు అని బాధ్యతారహితంగా వ్యవహరిస్తే సహించేది లేదని చెప్పారు.. అనంతరం శాఖాపరంగా ప్రస్తుతం అమలు అవుతున్న ప్రభుత్వ పథకాల గురించి ఏ మేరకు ప్రజలకు అందాయి, ప్రభుత్వం నుంచి ఇంకా ఏమన్నా అందించాల్సిన అవసరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ శాఖలలో రైతులకు అందుతున్న పథకాలను తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ, డిఆర్‌డిఎ, సాంఘిక సంక్షేమ శాఖ, రోడ్డు భవనాల శాఖ, విద్యాశాఖ తదితర శాఖలలో అమలవుతున్న పథకాల గురించి కావలసిన నిధులు గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుంతల నింపు పథకంలో మంచి పురోగతి సాధించడం పట్ల సంబంధిత అధికారులను ప్రశంసించారు. మరొక నెలలో మళ్లీ సమీక్ష సమావేశం ఉంటుందని అప్పటిలోగా అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖల్లో పురోగతిని కచ్చితంగా సాధించాలని లేనియెడల తగిన చర్యలు తీసుంటామని ఆమె అన్నారు. సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, తుంగభద్ర నీటి సంఘచైర్మన్ జోగిరెడ్డి, ఆర్‌డిఒ ,వివిధ శాఖల అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

2029లో పులివెందుల సీటును గెలవబోతున్నాం

పులివెందుల టౌన్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కుప్పం ఎంతో పులివెందుల కూడా అంతేనని, 2029లో ఎన్నికల్లో పులివెందుల సీటను గెలవబోతున్నామని బిసి సంక్షేమశాఖ, చేనేత, జౌళి శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత అన్నారు. పులివెందులలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రమంతా ఒక ఎత్తైతే పులివెందుల ఒకటి మరో ఎత్తని అన్నారు. ఒక 15 రోజులలో పులివెందులలో జలజీవన్ మిషన్ పనులను మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారని అన్నారు. ముందున్న లక్ష్యం 2029 ఎన్నికల్లో పులివెందులలో టిడిపి జెండాను ఎగరవేయడమే అన్నారు. ఈ నెలాఖరుకల్లా గ్రామ, మండల, మున్సిపల్, నియోజకవర్గ స్థాయి కమిటీలను పూర్తి చేయాలని, అలాగే ఔత్సా హికులను జిల్లా కమిటీలో కూడా తీసుకుంటామని చెప్పారు. రానున్న నెలలో జరిగే 44వ మహానాడు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు.

టిడిపిలో బాహాబాహీ

- ఇన్‌ఛార్జి మంత్రి సాక్షిగా ఎమ్మెల్సీపై దాడికి యత్నం
- రాంగోపాల్‌రెడ్డి, బిటెక్ రవి మధ్య గ్రూపు తగాదాలు
- మంత్రి జోక్యంతో సద్దుమణిగిన వివాదం

పులివెందుల తెలుగుదేశం పార్టీలో గ్రూపు రాజకీయాలు బహిర్గతమయ్యాయి. ఇరు గ్రూపుల మధ్య విభేదాలు తార స్థాయికి చేరాయి. జిల్లా ఇన్‌ఛార్జ్, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత సమక్షంలో బిటెక్ రవి గ్రూపునకు చెందిన వారు శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిపై దాడికి దిగారు. మంగళవారం స్థానిక శ్రీకర్ ఫంక్షన్ హాల్‌లో టిడిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి హాజయ్యారు. ఈ సమావేశానికి రాంగోపాల్‌రెడ్డి కూడా హాజరు కావడంతో సమావేశానికి రాకూడదని వేముల టిడిపి ఇన్‌ఛార్జి పార్థసారథిరెడ్డి గ్రూపునకు చెందిన వారు రాంగోపాల్ రెడ్డి పై దాడికి దిగారు. వైసిపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, టిడిపి నాయకులు చేస్తున్న పనుల్లో అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. మైనింగ్, ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటి ఉద్యోగాలు, క్యాంటిన్ విషయంలో రాంగోపాల్ రెడ్డి జోక్యం చేసుకుంటున్నారని వారు విమర్శించారు. మంత్రి సవిత, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి జోక్యం చేసుకోవడంతో గొడవ సద్దు మణిగింది. పది రోజుల కిందట వేముల మండలంలో కాంట్రాక్ట్ విషయంలో పార్థసారధి రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి గ్రూపులకు మధ్య ఘర్షణ జరిగింది. అప్పట్లో డిఎస్‌పి మురళీ నాయక్ జోక్యంతో ఘర్షణ సద్దుమణిగింది.

గొడవ పడుతున్న రెండు గ్రూపులు

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ముమ్మరం

- టిటిడి ఇఒ జె.శ్యామలరావు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిటిడి ఇఒ, జెఇఒ, కలెక్టర్, ఎస్‌పి,

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు కడప జిల్లా యంత్రాంగం, టిటిడి సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు వెల్లడించారు. మంగళవారం కల్యాణ వేదిక ప్రాంగణాన్ని జిల్లా అధికారులు, టిటిడి అధికారులతో కలిసి పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలోని పరిపాలన భవనం సమావేశ మందిరంలో ఇఒ, కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్, టిటిడి జెఇఒ వి.వీరబ్రహ్మంతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మీడియాతో మాట్లాడుతూ శ్రీసీతారాముల కల్యాణానికి టిటిడి చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారన్నారు. కల్యాణోత్సవాన్ని వీక్షించేలా ఈ ఏడాది భక్తుల సౌలభ్యం కొరకు అత్యాధునిక టెక్నాలజితో 21 ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. టిటిడి విజిలెన్స్ విభాగం నుండి 350 మంది, జిల్లా పోలీస్ యంత్రాంగం నుండి 2500 మంది భద్రతా సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్‌టిసి ద్వారా కడప నుండి ఒంటిమిట్ట వరకు 85 బస్సులతో 425 ట్రిప్పులు, రాజంపేట నుండి ఒంటిమిట్ట వరకు 40 బస్సులతో మొత్తం 625 ట్రిప్పుల ద్వారా భక్తులకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా శ్రీసీతారాముల కల్యాణానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాల పంపిణీ, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, హెల్ప్ డెస్క్‌లు, సైన్ బోర్డులు, పారిశుధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర విభాగాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. కడప జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్ మాట్లాడుతూ టిటిడి విజిలెన్స్ సిబ్బంది, జిల్లా పోలీసు యంత్రాంగం కలిసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తారన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాలలో సిసి కెమరాలు, కంట్రోల్ రూం ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. సమావేశంలో సిఎం ప్రోగ్రాం సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, కడప ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, కెఎంసి కమిషనర్ మనోజ్‌రెడ్డి, టిటిడి డిప్యూటీ ఇఒ నటేష్, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, డిఎస్‌పి వెంకటేశ్వర్లు, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు, డిపిఒ రాజ్యలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఇ శ్రీనివాస్‌రెడ్డి, విద్యుత్ ఎస్ఇ రమణయ్య, పలువురు జిల్లా అధికారులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

సింహ వాహనంపై సీతారామలక్ష్మణులు

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం రాత్రి ఏడు గంటలకు శ్రీ సీతారామలక్ష్మణులు సింహ వాహనంపై భకులకు అభయమిచ్చారు. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగ డుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం వట పత్రశాయి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. వాహనసేవలో ఆలయ డెప్యూటీ ఇఒ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సింహవాహనంపై రఘురాముడు

జిల్లా ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం : కలెక్టర్

- కమిటీ సమావేశంలో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు (పుట్టపర్తిసర్కిల్)

ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేస అన్ని రకాల మెరుగైన వైద్యసేవలను ప్రజలకు చేరువ చేస్తామని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రిలో హెచ్‌డిసి కో - చైర్మన్, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌డిసి చైర్మన్, కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ముందుకెళుతోందన్నారు. ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించడంల వైద్యులు, స్టాఫ్ నర్సులు బాగా శ్రమిస్తున్నారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, ఐఎంఎ అధికారులు ఆసుపత్రి అభివృద్ధికి తమవంతు ప్రత్యేక సహకారం అందించడం అభినందనీయం అన్నారు. ఆసుపత్రిలో పరికరాలు, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని ఆయన చెప్పారు. వివిధ విభాగాలలో కొరత ఉన్న సిబ్బందిని భర్తీ చేస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. ఆసుపత్రికి అవసమరైన మందులు, అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు కలెక్టర్ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు, ఎపిఎంఎస్ఐడిసి డిఇ నాగవెంకటేశ్వర్‌రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, ఐఎంఎ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

పట్టుదలతో కృషి చేస్తే విజయతీరాలను చేరుతారు

- వైవీయూ ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రణాళిక బద్ధమైన కృషి, పట్టుదల, విజయతీరాలను చేర్చుతాయని వైవీయూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి అన్నారు. యోగి వేమన యూనివర్సిటిలో మంగళవారం యూనివర్సిటీలో ప్లేస్మెంట్ సెల్ ఆధ్వరంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాద్ కెరీర్ కన్సల్టెంట్ సంస్థ సిఇఒ రోహిత్‌రావు మాట్లాడుతూ సరైన ప్రణాళిక, క్రమశిక్షణ ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు మెలకువలను ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. విద్యార్థులతో ఇంటరాక్ట్ అవుతూ అనేక విషయాలను చర్చించారు. ప్లేస్ మెంట్ సెల్ డైరక్టర్ ఆచార్య జి. విజయభారతి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి ఈ కార్యక్రమం ఉపయోగకరమని పేర్కొన్నారు. తగిన మెలకువలు నేర్చుకుని ముందుకు నడవాలని ఆకాంక్షించారు. ప్లేస్‌మెంట్ సెల్ సభ్యులు డాక్టర్. గణేష్ నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో హైదరాబాద్ కెరీర్ కనసల్టెంట్ సంస్థ పత్తిని, హృత్విక్, మణికంఠ, ప్రియ, మేఘన, సాకేత్, అభినయ, కళాశాల అధ్యాపకులు రజని,హరినాథ్‌రెడ్డి, రవి, రామ్ ప్రసాదరెడ్డి, నిరోషా, అనంత కుమార్, రాశేఖర్, వెంకటరమణ, సుధీర్ కుమర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎపిజిబి ప్రధాన కార్యాలయం తరలింపు దుర్మార్గం

ప్రజాశక్తి - కడప అర్బన్

రాయలసీమ ప్రయోజనాలను బలిపెట్టి, మే 1 నుంచి రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకును ఏర్పాటు చేస్తూ, దాని ప్రధాన కార్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఈనెల 7న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం దుర్మార్గమని రాయలసీమ ఆకాంక్షల పౌర వేదిక కో-ఆర్డినేటర్ అలవలపాటి రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయలసీమ వ్యాప్తంగా వివిధ వర్గాలు, తరగతులు పాల్గొన్న ఆందోళనలు కాదని వెలువడ్డ ఈ నోటిఫికేషన్ వెనుక స్పాన్సర్ బ్యాంకుల లాబీయింగ్, రాష్ట్ర ప్రభుత్వం అన్యాయమైన సిఫారసు, కేంద్ర ప్రభుత్వం బాధ్యతారహితమైన నిర్ణయం ఉన్నాయని తెలిపారు. తాజాగా కర్ణాటకలో రెండు గ్రామీణ బ్యాంకులు విలీనం అయ్యాయని, పెద్ద బ్యాంకు అయిన కర్ణాటక గ్రామీణ బ్యాంకు కేంద్రమైన బళ్లారిలో రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కానీ ఇదే సూత్రాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఎందుకు పాటించలేదని తెలిపారు. ఎపిజిబి ఉన్న కడపలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయకుండా అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించడం స్వార్థపరశక్తుల విజయమని తెలిపారు.

పేద విద్యార్థులకు సిఎం అండ : మంత్రి

ప్రజాశక్తి - తొండూరు

పేద విద్యార్థులకు సిఎం చంద్రబాబునాయుడు అండగా ఉన్నారని బిసి సంక్షేమ, చేనేత, జౌళి మత్రి ఎస్.సవితమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలో నూనతంగా నిర్మిస్తున్న ఎంజెపి ఎపి బిసి వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల నూతన భవనాలను, మౌలిక వసతులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు సిఎం అనేక పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఆమె వెంట కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పులివెందుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లా అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రతినిధులకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప క్యాథోళిక్ డయాసిస్ బిషప్‌గా సగినాల పాల్ ప్రకాష్ పట్టాభి షేకం బుధవారం కడప మరియా పురం సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ క్యాథోళిక ప్రతినిధులుగా వాటికన్ సిటీ నుంచి ఇనాన్సుయో, హైదరాబాద్ నుంచి కార్డినల్ పూల అంతోని మంగళవారం కడప ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. వీరికి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత పెనుబాల విజయకుమార్, ఆయన సతీమణి మౌనిక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ క్యాథోలిక్ క్రైస్తవ ప్రతినిధులుగా వారు కడపకు రావడం సంతోషంగా ఉందన్నారు. సగినాలకు జరుగు పట్టాభిషేక మహోత్సవంలో జిల్లా ప్రముఖులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వారిని ర్యాలీగా కాన్వాయ్‌లో తీసుకొచ్చి బిషప్ హౌస్ కు చేర్చారు. కార్యక్రమంలో నల్గొండ, హైదరాబాద్, శ్రీకాకుళం పీఠాధిపతులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రతినిధులకు స్వాగతం పలుకుతున్న పెనుబాల విజయ్‌కుమార్

మే 23న కువైట్‌లో మినీ మహానాడు

- ఎమ్మెల్యే మాధవికి ఆహ్వానం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎన్ఆర్ఐ తెలుగుదేశం కువైట్ ఆధ్వర్యంలో మే 23న కువైట్‌లో నిర్వహించే మినీ మహానాడు కార్యక్రమానికి ప్రభుత్వ విప్, కడప టిడిపి ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డిని ఆహ్వానించారు. మంగళవారం ద్వారకా నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బొకే, శాలువాతో ఎన్ఆర్ఐ టిడిపి కువైట్ కమిటీ ఉపాధ్యక్షులు రహమతుల్లా, అధ్యక్షులు ముస్తాక్ ఖాన్, కార్యదర్శి అంజాద్‌ఖాన్, కువైట్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే మినీ మహానాడు కార్యక్రమానికి కడప జిల్లా నుంచి నాయకులు పాల్గొనడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అందులో భాగంగా ఈ సారి కడప నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా మొట్ట మొదటిసారిగా మహిళ ఎమ్మెల్యేగా గెలిచి చరిత్రను తిరగరాసిన ఆర్.మాధవిని ఆహ్వానించామని తెలిపారు.

సైన్స్ ఫెయిర్‌తో విజ్ఞానం పెంపు

ప్రజాశక్తి - కడప అర్బన్

సైన్స్ ఫెయిర్‌తో విజ్ఞానం పెంపొందుతుందని న్యూ పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ సయ్యద్ గౌస్ పీర్ అన్నారు. మంగళవారం కాగితాల పెంటలోని పీస్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని తమ మేథోశక్తిని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు అబ్బురపరిచే విధంగా తమ ప్రతిభతో ఉత్తమ ప్రయోగాలు చేయడం ప్రశంసనీయమన్నారు. తమ పాఠశాలలో అతి తక్కువ స్కూల్ ఫీజు, అతి తక్కువ ధరలకే పుస్తకాలు, ఉచిత యూనిఫామ్ (రెండు జతలు) లభించడంతోపాటు ఉత్తమ విద్య అందరికీ అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. అకాడమిక్, అరబిక్ విద్యలతో పాటు ఖురాన్, కరాటేలను కూడా సామాన్యులకు అందుబాటులో ఉండే విదంగా న్యూ పీస్ స్కూల్ ని ఏర్పాటు చేశామని తెలిపారు. 2025-26 సంవత్సరానికి అడ్మిషన్లు మొదలైనవి కాబట్టి ఈ సదవకాశాన్ని అందరూ ఉపయోగించుకుని, వెంటనే తమ పిల్లలను తమ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

విద్యార్థులను అభినందిస్తున్న గౌస్‌పీర్

యాక్సెస్ హెల్త్ కేర్ సేవలు స్ఫూర్తిదాయకం : జెసి

ప్రజాశక్తి - కడప అర్బన్ : యాక్సెస్ హెల్త్ కేర్, చెన్నై వారి సేవలు స్ఫూర్తిదాయకమని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాల యంలో జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన 'కృత్రిమ కాళ్ళ పంపిణీ' కార్యక్రమం నిర్వహించారు. మార్చి 6,7 తేదీలలో 219 మంది కాలు కోల్పోయిన విభిన్న ప్రతిభావంతులకు కాలు కొలతలు తీసుకున్నారు. వారందరికీ యాక్సెస్ హెల్త్ కేర్ ఫ్రీడమ్ ట్రస్ట్ చెన్నై వారు కృత్రిమ కాళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. స్పాన్సర్స్ తోడ్పాటుతో ఆధునిక కృత్రిమకాలు ఒక్కొక్కటి రూ.51వేలు. సుమారు రూ.67 లక్షల విలువ చేసే ఆధునిక కృత్రిమ కాళ్ళు విభిన్న ప్రతిభావంతులకు అమర్చారు. ఈ సందర్భంగా జెసి అదితి సింగ్ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమం నిరాడంబరంగా ఎంతో ప్రభావవంతంగా నిర్వహించడం హర్షణీయమని తెలిపారు. వీరి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ సుందర్ మాట్లాడుతూ ఫ్రీడమ్ ట్రస్ట్ తరపున ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉండటం గర్వంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు ఆర్.వి. క్రిష్ణ కిషోర్ పాల్గొన్నారు.

చమురు ధరలు వెంటనే తగ్గించాలి

మాట్లాడుతున్న విజయజ్యోతి

ప్రజాశక్తి - కడప : గృహ అవసరాలకు వినియోగించే ఎల్‌పిజి సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడం తగదని, వెంటనే తగ్గించాలని డిసిసి అధ్యక్షులు ఎన్.డి. విజయ జ్యోతి పేర్కొన్నారు. సామాన్య ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు.14.2 కిలోల గృహ అవసరాలకు వినియోగించే ఎల్‌పిజి సిలిండర్ ధరను రూ.50 మేర పెంచడం వల్ల సామాన్య వినియోగదారులు, ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద లబ్ధి దారులకు ఆర్థిక భారం పడుతుందని అన్నారు. లీటర్ పెట్రోల్, డీజిల్ పై రూ. 2 చొప్పున పెంచిన ఎక్సైజ్ సుంకం వల్ల సమాజంలోని పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని తక్షణమే పెంచిన ఎక్సైజ్ సుంకాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.గత 15 నెలల్లో ఇది 9వ సారి ధరల పెంపు జరిగిందని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు 41 శాతం తగ్గినప్పటికీ, ఆ లాభాలను ప్రజలకు అందించకుండా కేంద్ర ప్రభుత్వం బీద, మధ్యతరగతి ప్రజలపై భారాన్ని మోపుతుందన్నారు. ఎల్‌పిజి, పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని, పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక భారం నుంచి ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

అధైర్య పడకండి.. అండగా ఉంటాం

- ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

అధైర్య పడకండి.. అండగా ఉంటామని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వారి సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను త్వరగా పరిష్కరించాలని ఎంపీ కోరారు. కూటమి ప్రభుత్వం దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని, సంక్షేమ పథకాలు కూడా తొలగించే ప్రయత్నం చేస్తున్నారని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎంపీ దృష్టికి తెచ్చారు. ఇందుకు ఆయన స్పందిస్తూ మీ అందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎప్పటికీ మీ వెంటే ఉంటామని హామీ ఇచ్చారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

- కళాశాల కరస్పాండెంట్ ఎ.నారాయణరెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

కష్టపడి చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీచైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎ.నారాయణరెడ్డి అన్నారు. కళాశాలలో మంగళవారం వార్షికోత్సవం, వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతస్థాయికెదగాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ పి.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో నెగ్గాలని, అప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వై.నారాయణరెడ్డి మాట్లాడుతూ వార్షిక నివేదికను విద్యార్థులను ఉద్దేశించి వివరించారు. అనంతరం క్రీడా పోటీల్లో నెగ్గిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు వేసిన నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో డైరెక్టర్ నీరజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు రాజకీయ అవకాశాలు కల్పించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర రాజకీయాల్లో నేడు ఆర్థికంగా ఉన్న వారికే అవకాశాలు ఉండడంతో బ్రాహ్మణులకు అవి ఎండమావులుగా మారాయని, బ్రాహ్మణులను రాజకీయంగా పైకి తేవడానికి టిడిపి ప్రాధాన్యతనివ్వాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు సుగురు రఘునాథరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పివిఎస్‌వి ప్రసాదరావు ప్రభుత్వాన్ని కోరారు. ఆ మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. కడప పర్యటనకు వచ్చిన పల్లా శ్రీనివాసరావును స్టేట్ గెస్ట్‌హౌస్‌లో కలిసి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడి వినతిపత్రం ఇచ్చారు. పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

మోడల్ ప్రైమరీ స్కూళ్ల ఏర్పాటుకు సన్నాహాలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండల వ్యాప్తంగా మూడు మోడల్ ప్రైమరీ స్కూళ్ల ఏర్పాటుకు ప్రభు త్వం శ్రీకారం చుట్టింది. మండల వ్యాప్తంగా 30 ప్రైమరీ స్కూళ్లు ఉండగా.. 854 మంది విద్యార్థులు చదువుతున్నారు. మోడల్ ప్రైమరీ స్కూళ్ల ఏర్పాటుతో విద్యార్థులకు మంచి విద్య అందనుంది. మండలంలోని సింహాద్రిపురం, బి.చెర్లోపల్లి, బలపనూరు గ్రామాలను మోడల్ ప్రైమరీ పాఠశాలలకు ఎంపిక చేశారు. ఐదుగురు ఉపాధ్యాయులచే బోధించనున్నారు. మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఐదు మంది ఉపాధ్యాయులచే విద్య బోధనను అందించనున్నారు. ప్రస్తుతం చాలా గ్రామాల్లో ప్రైమరీ పాఠశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల సంఖ్య కూడా ఒకటి లేదా రెండు మాత్రమే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు ఇలా ఉపాధ్యాయ విద్యాబోధన సాగించడం కష్టతరం. ఈ కారణంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించలేరని చాలామంది తల్లిదండ్రులు భావించి ప్రైవేట్ పాఠశాల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం అలా కాకుండా ప్రైమరీ ప్రాథశాల పరిధిలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ఐదుగురు ఉపాధ్యాయులచే విద్యనందించేందుకు మోడల్ ప్రైమరీ పాఠశాలను ఎంపిక చేసింది.

వందేళ్ల చరిత్ర కలిగిన పాఠశాల గదుల తొలగింపు..

మండల కేంద్రమైన సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత తరగతి గదులను తొలగించి, వాటి స్థానంలో మోడల్ ప్రైమరీ పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ పాఠశాలకు వందేళ్ల చరిత్ర ఉంది. ఎంతోమంది విద్యార్థులను ఉన్నతస్థాయిలో నిలబెట్టిన ఘన చరిత్ర కలిగిన పాఠశాల. ఇటీవలే ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు నూతన భవన సముదాయం ఏర్పాటులో తమ వంతు సహకారం అందించి కామన్ మ్యాన్ కార్పొరేట్ పాఠశాలగా రూపుదిద్దారు.

పాత పాఠశాల భవనం తొలగిస్తున్న జెసిబి యంత్రం

నాణ్యమైన విద్య అందించాలని లక్ష్యం..

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగానే మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఎంపిక చేశారు.

- ఓబులేసు, ఎంఇఒ, సింహాద్రిపురం

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న రైతు నాయకులు

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఏటూరు గ్రామంలో దెబ్బతిన్న పెసర పంటను ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ విత్తన కంపెనీలు, పురుగుమందు దుకాణదారులు కల్తీకి పాల్పడుతుండడం వల్ల రైతుల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇటీవల ఓ ప్రముఖ కంపెనీకి చెందిన రసాయనాలను పిచికారీ చేయడం వల్ల ఏటూరు సమీప ప్రాంత పొలాల్లో పెసర పంట దెబ్బతిని నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కల్తీ విత్తనాలు, పురుగు మందులు అమ్ముతున్నా ప్రభుత్వం, అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో రైతు వీరభద్ర, సిపిఎం మండల కమిటీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, సుబ్బరాయుడు, అభినయ్ కుమార్ పాల్గొన్నారు.

దోమల నియంత్రణ మనందరి బాధ్యత

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

దోమల నియంత్రణ మనందరి బాధ్యత అని వైద్యాధికారి డాక్టర్ శాంతకుమార్ తెలిపారు. మంగళవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జెండమాన్ వీధిలో వైద్యాధికారి శాంతకుమార్ ఆధ్వర్యంలో దోమల నివారణకు సైఫోనోత్రిన్ పిచికారీ చేశారు. ఇంటింటా ఫీవర్, లార్వా సర్వే నిర్వహించరు. ప్రజలకు దోమ కాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. దోమ కాటుకు గురికాకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాల న్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సబ్ డివిజన్ వైద్యాధికారి సిద్దయ్య, ఆరోగ్య కార్యకర్త సోమేశ్వరి, ఆశా కార్యకర్తలు మాధవి, సౌందర్య, శానిటరీ సెక్రటరి సోమన్న పాల్గొన్నారు.

నీటిలో సైఫోనోత్రిన్ కలుపుతున్న వైద్య సిబ్బంది

సూపరింటెండెంట్‌ను తొలగించడం తగదు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ అగస్టిన్ రాజును అర్ధాంతరంగా తొలగించడం తగదని సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసూదాస్ తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాల యంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్‌ను అభివృద్ధి వైపు నడిపించి, పేదలకు కార్పొరేట్ వైద్యం అందించిన వ్యక్తి డాక్టర్ అగస్టిన్ రాజు అని కొనియాడారు. అలాంటి వ్యక్తిని అర్ధాంతరంగా రాత్రికి రాత్రి మెడికల్ సూపరింటెండెంట్ నుంచి తొలగించడం దుర్మార్గమన్నారు. ఆయన స్థానంలో అనర్హుడిగా ఉన్న వ్యక్తిని ఎలా నియమిస్తారని సంబంధించిన సిఎస్ఐ డయాలసిస్ బిషప్‌ను ప్రశ్నిస్తున్నామన్నారు. ఆస్తులపై కన్నేసిన కొంతమంది వ్యక్తుల ఆటలు డాక్టర్ అగస్టిన్ రాజ్ సాగనియ్యకుండా చూస్తూ సిఎస్ఐ ఆస్తులను కాపాడుతూ వచ్చారన్నారు. డాక్టర్ అగస్టిన్ రాజును అడ్డుకునే ధైర్యం లేక ఇలా అర్ధాంతరంగా ఆయనను మెడికల్ సూపరింటెండెంట్ నుంచి తప్పించారన్నారు. బిషప్ చెబితే చేశామని చెప్పడం లేబర్ చట్టానికి వ్యతిరేకమన్నారు. అకారణంగా తొలగించిన రాజును విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యుడు ఎ.వినయ్‌కుమార్, సిఐటియు సభ్యుడు మధు, రవి పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గృహావసరాలకు వినియోగించే సిలిండర్లకు ఉజ్వల పథకం లబ్ధిదారులకు రూ.50 పెంపు దారుణమన్నారు. ఇప్పటికే దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్న దశలో నిత్యవసరాలైన గ్యాస్ ధరను పెంచడం ప్రజల నెత్తిన బండవేయడమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకంపై కూడా భారం పడుతుందన్నారు. కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరుతున్నామన్నారు.

జోరుగా దోస అమ్మకాలు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా దోస పంట దిగుబడి ప్రారంభమైంది. ఖరీఫ్ పంట నూర్పిడి అనంతరం విస్తారంగా రైతులు దోస సాగు చేశారు. ముఖ్యంగా చాపాడు, మైదుకూరు, ఖాజీపేట మండలాల్లో దోస సాగులో ఉంది. సాధారణ రకంతోపాటు జ్యూస్ రకం దోసకాయలను అధికంగా సాగు చేశారు. చాపాడు మండల పరిధిలో అయ్యవారిపల్లి, రామదాసుపురం, సీతంపల్లె, మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో సరస్వతీపేట, చుట్టుపక్కల ఖాజీపేట మండల పరిధిలో బక్కాయపల్లి, గుంటూరు కొట్టాలు, నడిపెన్న కొట్టాలు, భూమాయపల్లి తదితర గ్రామాల పరిధిలో దోస సాగును రైతులు చేపట్టారు. కాడెద్దులకు, విత్తనాలు, ఎరువులు, మందులతో కలిపి ఎకరాకు రూ.20 వేలకు పైగా ఖర్చు అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. నియోజకవర్గ పరిధిలో వెయ్యి ఎకరాల వరకు దోస సాగులో ఉంది. ప్రస్తుతం పంట దిగుబడి ప్రారంభమైంది. కిలో రూ.20తో అమ్మకాలు చేపడుతున్నారు. గుంటూరు, నెల్లూరు, తిరుపతి తదితర నగరాలకు ఎగుమతి చేపడుతున్నారు. స్థానికంగా మైదుకూరు కడప హైవేపై గుంటూరు కొట్టాలు వద్ద అధికంగా అమ్మకాలు చేపడుతున్నారు. కార్లు, వాహనాల్లో వెళ్లేవారు దోసకాయలను రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేస్తున్నారు.

మైదుకూరు వద్ద ప్రధాన రహదారిపై దోసకాయల అమ్మకం

ధరలు పతనం.. అరటి రైతులు విలవిల

సాగులో ఉన్న అరటితోట

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం కల్పిస్తున్నామని పెద్ద ఎత్తున చేస్తున్న ప్రగల్భాలు పలుకుతూ ప్రచారం చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం ఆచరణకు నోచుకోకపోగా, అందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. అరటి పంటకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొస్తాం. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం అంటూ ప్రకటనలు చేయడం తప్ప.. ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఉద్యాన పంటలను సాగులు చేసే రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విధంగా అరటి ధరలు పూర్తిగా పతనమయ్యాయని, దళారుల ప్రమేయం వల్ల పంట ఉత్పత్తులను తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఫలితంగా తీవ్ర నష్టాలు వస్తున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ప్రతి ఏడాది వందల ఎకరాల్లో అరటిపంటను రైతులు సాగు చేస్తున్నారు. పంట ప్రారంభంలో టన్ను ధర రూ.22,000 ఉండగా, ప్రస్తుతం టన్ను ధర రూ.8వేలు మాత్రమే ఉందని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని ఉద్యాన రైతులు విలవిల్లాడిపోతున్నారు. దళారులు నిర్ణయించిన ధరకే అరటిని అమ్ముకోవాల్సి వస్తుందని తెలిపారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో అరటికి డిమాండు తగ్గిందనే కారణంతో ధరలు తగ్గాయని దళారులు అంటున్నారని, వారు సిండికేట్‌గా ఏర్పడి అమాంతంగా ధరలు తగ్గించేశారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఉద్యాన పంటలను సాగు చేసే రైతులకు గిట్టుబాటు ధర కల్పించి మార్కెటింగ్ సదుపాయం ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సేంద్రియ ఎరువుకు భలే గిరాకీ

ప్రజాశక్తి - చాపాడు

గ్రామాల్లో సేంద్రియ ఎరువుకు గిరాకీ పెరుగుతోంది. ప్రస్తుతం రాబోయే ఖరీఫ్ సీజన్‌కు రైతులు ఎరువును సిద్ధం చేసుకుంటున్నారు. ఆవులు, గేదెల పేడను నిల్వ ఉంచిన దిబ్బలను సేంద్రియ ఎరువులుగా రైతులు వినియోగించడం తెలిసిన విషయమే. రసాయన ఎరువుల వాడకం పెరిగిన తర్వాత సేంద్రియ ఎరువుల వినియోగం తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయంపై రైతుల ఆసక్తి కనబరుస్తున్నారు. అందులో భాగంగా ఆవుల, ఎనుముల పేడను పంట పొలాలకు అధికంగా ఉపయోగిస్తున్నారు. ఎరువుల దిబ్బలను కొనుగోలు చేసి పంట పొలాలకు తరలిస్తున్నారు. ఎరువుల దిబ్బలను కొనేందుకు ఇతర ప్రాంతాల నుంచి రైతులు వస్తున్నారు. ట్రాక్టర్ సేంద్రియ ఎరువు రూ.4 వేల నుంచి రూ.5వేల వరకు వెచ్చించి కొను గోలు చేస్తున్నారు. రైతులు వ్యవ సాయ పనుల్లో నిమగ్నమ వుతున్నారు. ఎరువును సేకరించడం, పంట పొలాల లెవెలింగ్, మట్టి తోలకం పనులు చేపడుతున్నారు. పసుపు, నూగు, మినుము, సొద్ద వంటి ఇతర ఆరుతడి పంటలు నూర్పిడి చేపడుతున్నారు.

సేంద్రియ ఎరువును ట్రాక్టర్‌లో తరలిస్తున్న రైతులు

ఆధార్ కేంద్రం పునరుద్ధరణ

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు-2 సచివాలయంలో ఆధార్ కేంద్రాన్ని మంగళవారం ఎంపిడిఒ ముకుందారెడ్డి పునరుద్ధరించారు. డిజిటల్ అసిస్టెంట్ అనారోగ్యం కారణంలో సెలవుపై వెళ్లారు. ఈ నేపథ్యంలో గత ఐదు రోజులుగా ఆధార్ సేవలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉప్పలూరు సచివాలయం డిజిటల్ అసిస్టెంట్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

క్రైం కార్నర్

ఇద్దరు బెల్టుషాపు నిర్వాహకులు అరెస్టు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

కమలాపురం పట్టణంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఇద్దరిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ గోపికృష్ణ తెలిపారు. పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ మాట్లాడుతూ మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్ (స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీస్ విభాగం) బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వారిపై ఫిర్యాదులు వెళ్లడంతో దాడులు చేశారన్నారు. విజయవాడకు చెందిన ఎస్‌టిఎఫ్ సిఐ శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం టీం, స్థానిక ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారన్నారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న రాజు, శంకర్‌ను అరెస్టు చేశామన్నారు. వీరి వద్ద నుంచి 85 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బెల్టు షాపులు ఎక్కడైనా నిర్వహిస్తుంటే తమకు సమాచారం ఇవ్వాలని సిఐ ప్రజలకు సూచించారు. నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : KADAPA

I.P.No. 65/2024

1)Jaganatham Subbaiah,S/o Nagaiah, aged about 55 years,
2) Jaganatham Bhusamma,W/o Subbaiah,aged about 40 years,
No.s 1 and 2 are residents of D.No.38/5972, Dandora Colony,Ramanjaneya- puram, Kadapa City.
...Petitioners/Debtors

Vs

1)Dasari Ganganna,S/o Subbanna,aged about 60 years,resident of Kaluvapalli village, Proddatur Mandal, YSR District.
2)S.Kandla Buddanna,S/o Subbarayudu,aged about 50 years, resident of D.No.5/62, Venkatswarapet, Proddatur Town, YSR District.
3)Palukuri Peddabbi,S/o Naganna,aged about 48 years, resident of D.No.14/ 240,Saraswathi Nagar, Chennur Village and Mandal, YSR District.
4)Jaganatham Muni,S/o Venakta Subbaiah,aged about 44 years,resident of D.No.3/42,Patha kadapa, Kadapa city.
5)Dera Sekhar,S/o Sriramulu 50 years, resident of D.No.2/151-7-1,Maruthi Nagar, Muddaniur Town and Mandal, YSR District..
6) Medari Yerranna,S/o Rosaiah,aged about 42 years, resident of D.No.2/57- 2, Kondapuram Village and Mandal, YSR District.
7)Dasari Macha,S/o Subbaiah,aged about 50 years, resident of D.No.32/34-6-2- 1,Devuni Kadapa, Kadapa city.
8) Dasari Chinnabba,S/o Naganna,aged about 55 years, resident of D.No.35/36- 8-2-1,Dandu, Alamkhanpalli,Kadapa city.
9)D.C.Venkataiah,S/o Nagi Reddy,aged about 42 years,resident of D.No.41/32, Sankarapuram, Kadapa city.
10)Dasari Venkataiah,S/o Subbaiah, aged about 55 years,resident of Kogatam Village and Post, Kamalapuram Mandal, YSR District.
11)Jaganatham Naganna,S/o Peddabbi,aged about 60 years, D.No.35/465, Ganjikuntal Colony, Kadapa city.
12) Gudur Nagesh,S/o Gopal,aged about 45 years, resident of D.No.42/3334, N.G.O.Colony, Kadapa city.
13) Dasari Nagaiah,S/o Pullaiah,aged about 55 years, resident of D.No.12/679- 1,Alamkhanpalli, Kadapa City.
14) Bypass Anjaiah,S/o Subbarayudu,aged about 60 years,resident of D.No. 41/234, Sri Lakshmi colony, near Bypass Road, Kadapa city.
15)Mehdari Kumar,S/o Sankar,aged about 45 years, residing at D.No.12/897, Ramanjaneyapuram, Kadapa city.
16)Jaganatham Anjaneyulu,S/o Gangaiah,aged about 57 years, resident of D.No.13/256, Sarvodaya Colony, Ramanjaneyapuram, Kadapa city.
17) Ramohan, S/o Kondaiah,aged about 30 years, resident of D.No.42/346,M.J. Kunta, Kadapa city.
18) Mallesh,S/o Ramudu,aged about 45 years,resident of D.No.10/965, Sivannandapuram, Kadapa city.
19) Dasari Suresh,S/o Venkataiah,aged about 46 years, resident of D.No.35/987, Jayanagar Colony, Kadapa city.
20) Dasari Kumar,S/o Venkatesu,aged about 50 years, resident of D.NO.39/457, Kondayapalli, Kadapa city.
21) Bandi Ramudu,S/o Peddabbi,aged about 59 years, resident of D.No.32/398, Tilak nagar, Chinnachowk, kadapa city.
22) Benguluru Peddabbi,S/o Nagaiah, aged about 58 years, Flat No.76,Minerva Apartments, Ramamurthy Nagar,K.R.pura,Benguluru city, Karnatka State.
23) Vempalli Subbaiah, S/o Hanumanthu, aged about 60 years, D.No.1/457, Nagarigutta, Pulivendula Town and Mandal, YSR District.
24) Dasari Balamma, W/o Peddodu, aged about 55 years, resident of D.No.1/90, Nagarigutta, Puliven dula Town and Mandal, YSR District.
25) Dasari Nagaiah, S/o Chinnabbi, aged about 67 years, resident of D.No.39/125, Kondayapalli, Kadapa City.
26) Vanam Sankaraiah, S/o Voosaiah, aged about 60 years, resident of D.No.24/890, Ganjikunta Colony, Kadapa City.
...Respondents/Creditors

GENERAL PUBLIC NOTICE

The above named petitioner filed the above I.P., praying the Hon'ble Court to declare him as an indigent person and also for other reliefs. If either respondents or any persons are having objections to appear before the above named Court on 15.04.2025 either in person or through your authorized counsel. Failing which the matter will be decided as exparte.

//By Order of the Court//
B.GURAPPA NAIDU
Advocate,
KADAPA

IN THE COURT OF THE 2ND Addl.DISTRICT JUDGE KADAPA AT PRODDATUR

G.W.O.P. No. 11/2025

1)షేక్ మొహమ్మద్ ముజీమిల్, S/o షేక్ సాహుల్ a/a 8 years ముస్లిం మైనర్.
2)షేక్ మహమ్మద్ హాఫీజ్, S/o షేక్ సాహుల్ a/a 8 years, ముస్లిం మైనర్ వీరిద్దరూ మైనర్లు అయినందున వీరీ యొక్క న్యాచురల్ గార్డియన్ షేక్ యాస్మిన్, W/o షేక్ సాహుల్.
...Petitioners

V/s

Nil. ...Respondents

పై నెంబరు GWOP నందు పిటిషన్ అయినటువంటి 1) షేక్ మహమ్మద్ ముజీమిల్ 2)షేక్ మహమ్మద్ హాఫీజ్ ఇద్దరు మైనర్లు అనియు వీరి తండ్రిగారైన షేక్ సాహుల్ మీరి మీద ప్రేమతో తనకు చెందిన పిటీషన్ షెడ్యూల్ ఆస్తిని వారి పేర రిజిస్టర్ చేస్తూ వారి తల్లి గారైన షేక్ యాస్మిన్ గార్డియన్‌గా తెలిపినారు. అప్పటినుండి సదర మైనర్లు మంచి చెడులు వారి తల్లి గారే చూస్తున్నారని వారికి ప్రస్తుతం మంచి చదువులు చెప్పించుటకును ఈమె దగ్గర ఎటువంటి ఆదాయము లేనందువలన సదరు పిటిషనర్లు 1&2ల యొక్క మంచి బాగోగులు చూసుకునుటకు గాను వారి తరుపున గార్డయన్‌గా నియమిస్తూ వారి పేరు ఉన్నటువంటి షెడ్యూల్ దాఖల ఆస్తిని అమ్ముకొనుటకు గాను అనుమతి మంజూరు చేయమని రాజశ్రీ కోర్టు నందు పై నెంబరు GWOPని దాఖలు చేసి ఉన్నారు. పిటిషనర్లు పేర ఉన్నటువంటి షెడ్యూల్ దాఖలా ఆస్తిని అమ్ముకొనుటకుగాను అనుమతి మంజూరు చేయుటలో ఎవరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల రాజశ్రీ కోర్టు వారి ఎదుట 10.4.2025 వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఖద్దున గాని, వకీల్ ద్వారా హాజరై ఏమైనా ఆక్షేపణాలు ఉన్న ఎడల తెలుపుకొనవలెను.

SCHEDULE

Site situavted in ysr district proddatur sab district, proddatur mandal in kottapalli grama panchayath ward no 11,M.G auto nagar area kottapalli village fields plat no 165
Survey no 547 పైకి 50×30 feet or 15.240×9.144 Meters bounded as follows
East :- site in plot no 172
West :- 33 feet width layout road
North :- site in plot no 164
South :- site in plot no 166
Market valve rs 5,16,460.00

వాయిదా: 10.04.2025

ఏం.కొండారెడ్డి
ఓబులేసు
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P.No. 59/224

1) పోలిశెట్టి రామాంజనేయులు, S/o పోలిశెట్టి సంజీవ రాయుడు వయస్సు58 సం॥రాలు హిందూ, వ్యవసాయం, సాకిన్ D.No.3/114 పెద్ద పసుపుల గ్రామం పెద్దముడియం మండలం.
2) పోలిశెట్టి సంజీవ రాయుడు, S/o పోలిశెట్టి ఆదినారాయణ వయస్సు 42 సం॥రాలు హిందూ, వ్యవసాయం, సాకిన్ D.No. 3/112A, పెద్ద పసుపుల గ్రామం పెద్దముడియం మండలం.
3) అంగం దస్తగిరయ్యా,S/o రామయ్య వయస్సు 65 సం॥రాలు వ్యవసాయం, సాకిన్ D.No.1/147, పెద్ద పసుపుల గ్రామం పెద్దముడియం మండలం.
...పిటిషనర్లు

V/S

1) దొండపాటి గోపాల్, S/o దొండపాటి దుర్గన్న వయస్సు 45 సం॥రాలు వ్యాపారం, సాకిన్ D.No.5/4, పెద్దపసుపుల గ్రామం, పెద్దముడియం మండలం.
2) అరికోటం ఓబులమ్మ,W/o దొండపాటి గోపాల్ 40సం॥రాలు వ్యాపారం,సాకిన్ D.No.5/4, పెద్దపసుపుల గ్రామం, పెద్దముడియం మండలం. ...రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా మా కక్షిదారుడ్లు అయిన పిటిషనర్లు ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు రెస్పాండెంట్స్ పైన I.P. Petition షెడ్యూల్ దాఖల ఆస్తి Documentని ANNULING చేయమని దాఖలు చేసి ఉన్నారు. అట్టి పిటిషన్ పై ఎవరికైనా ఎటువంటి ఆక్షేపనలు ఉన్నాయెడల 1.5. 2025 వ తేదీన ఉదయం 10:30 నిమిషాలకు పై కోర్టు యందు స్వయంగా గాని లాయర్ ద్వారా గాని హాజరై తెలుపుకొనవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 01.05.2025

//By Order of the Court//
P.S. రంగారెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE HON'BLE IIAddl. JUNIOR CIVIL JUDGE, KADAPA

O.S. No.43/2024

1.P.CHANDRA SEKHAR REDDY, S/o. P.Srinivasulu Reddy,
2.P.Vanitha Vani W/o P,Chandra Sekhar Reddy
Both are residing at D.No.42/500-1,N.G.O. Colony, Kadapa, Y.S.R. District.
...Plaintiff

Vs

Mayana Imran Begum, w/o Sadaq Hilal, Muslim, D.No. 42/477-36-3 to 6 sabhapathi Road, N.G.0. Colony, Kadapa,Y.S.R. District.
...Defendant

SUMMONS TO DEFENDANT

Please take notice that the Hon'ble Court has ordered for summons to the defendant to appear on 25-04-2025 at 10:30 A.M. in the above Court either personally or through Advocate failing which the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//
Y. SRINIVASULU
Advocate for plaintiff,
KADAPA